**నువ్వు..!**

సృష్టిలోని పువ్వుల సౌకుమార్యం ఒక ఎత్తు
నీ మేని మృధుత్వమొకఎత్తు
లయబద్ధంగా విన్పించే సంగీతమొకఎత్తు
నీ కదలికల అలికిడి మరో ఎత్తు
కరిమేఘాలు ఒకఎత్తు
నీ జుత్తు మరో ఎత్తు
రెండు కొండల నడుమ సూర్యుడొక ఎత్తు
కనుబొమలమధ్య బొట్టు మరోఎత్తు
పొలందున్నే నాగటిఛాలు ఒకఎత్తు
నీ నాసిక మరోఎత్తు
ఛెర్రీ పళ్ళొకఎత్తు
దగ్గరైన నీచిన్ని పెదవులొకఎత్తు
నెలవంక ఒకఎత్తు
నడుం వంపు మరోఎత్తు
రాయంచ నడకలొకఎత్తు
నీ మందగమనం మరోఎత్తు
హరివిల్లు వర్ణాలొకఎత్తు
నీ శరీర కాంతులు మరోఎత్తు
సువాసనలొకఎత్తు
నీ మేని సహజ పరిమళాలొకఎత్తు
కవులు వర్ణించిన కావ్యనాయికలు
అప్సరసలు..ఒకెత్తు
నువ్వుమాత్రం ఖచ్చితంగా మరోఎత్తు!

**- ప్రతాప వెంకట సుబ్బారాయుడు**

**"ఈ కవిత నా సొంతం..అనుసరణ కాని..అనుకరణ కాని కాదు..ప్రసారం కాలేదు"**

**చిరునామా:**
**ప్లాట్ నం:B-40**
**రోడ్ నం:4**
**జె జె నగర్**